# నాన్నా..... పులి

అనగనగా ఒక గ్రామంలో ఒక గొఱ్ఱెల కాపరి, తన కొడుకుతో పాటు ఉండేవాడు. ఒక రోజు మేకలని మేపడానికి వెళ్తూ తన కొడుకుని కూడ వెంటబెట్టుకుని వెళ్ళాడు. అడవిలోకి వెళ్ళాక , తండ్రి ఏమొ వంట చెఱుకు కోసం వెళ్తూ కొడుకుని మేకలకి కాపలాగా పెట్టి, ఒకవేళ పులి వస్తే తనని బిగ్గరగా పిలవమని చెప్పి అడవిలోపలికి వెళ్ళాడు.

మరి మన పిల్ల వాడెమో కొంచెం కొంటెవాడాయె. సరే ఒక వేళ నేను గట్టిగా పిలిస్తే నాయన వస్తాడో లేదో చూద్దాము అని "నాయనా పులి వచ్చింది" అని బిగ్గరగా అరిచాడు. అది విని తండ్రి ఏమో గబగబా పరిగెత్తుకుని వచ్చాడు. కానీ అక్కడ పులి లేదు.సరే అని తండ్రి మళ్ళీ కట్టెలు అవీ కొట్టుకుని రావటానికి అడవి లోపలికి వెళ్ళాడు.

పిల్లవాడు మళ్ళీ ఊరుకోకుండా, కొంచెం సేపు ఆగాక "నాయనా పులి వచ్చింది" అని బిగ్గరగా అరిచాడు. అది విని తండ్రి ఏమో గబగబా పరిగెత్తుకుని వచ్చాడు. కానీ అక్కడ పులి లేదు.సరే అని తండ్రి మళ్ళీ కట్టెలు కొట్టుకోవడానికి లోపలికి వెళ్ళాడు.

పిల్లవాడు మళ్ళీ ఊరుకోకుండా, కొంచెం సేపు ఆగాక "నాయనా పులి వచ్చింది" అని బిగ్గరగా అరిచాడు. అది విని తండ్రి ఏమో గబగబా పరిగెత్తుకుని వచ్చాడు. కానీ అక్కడ పులి లేదు.అప్పుడు తండ్రి కోపంతో పిల్లవాడి మీద అరిచి మళ్ళీ కట్టెలు కొట్టుకోవడానికి లోపలికి వెళ్ళాడు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఈసారి మేకల వాసన పట్టి నిజంగానే పులి రానే వచ్చింది. అప్పుడు మన కుఱ్ఱవాడు "నాయనా పులి వచ్చింది" అని బిగ్గరగా అరిచాడు. కాని ఈ సారి తండ్రి రాలేదు. ఎందుకు ? పిల్లవాడు ఊరికే తమాషాకి అలా అంటున్నాడు అని అనుకుని ఆయన తన మానాన కట్టెలు కొట్టుకుంటున్నాడు.

పులి మేకలన్నిటిని చక్కా తినేసి పోయింది.

## పిల్లలూ మరి ఈ కథలో నీతి ఏమిటి ?

## ఒకసారి అబద్ధము చెప్పిన వాడి మాటలు ఎవరు నమ్మరు, కాబట్టి నవ్వులాటకయినా అబద్ధము చెప్పకూడదు

**Keywords: Nanna Puli katha, Telugu lO china pillala kathalu, Neeti Kathalu**

**www.maganti.org**
**Vamsi M Maganti**
**contact@maganti.org**



PDF created with pdfFactory trial version www.pdffactory.com